తేది: 06.02.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "ఈ-లెర్నింగ్, ఈ-అసెస్‌మెంట్ & ఎడ్యుకేషన్ టెక్నాలజీస్" అన్న అంశంపై మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాపును సోమవారం వర్శిటీలోని ఎమెనో భవనంలో ఉదయం 10.30 గంటకు వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ఆధునిక విద్యా విధానంలో ఈ-లెర్నింగ్ ప్రాసెస్ చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఈతరం అధ్యాపకులు, విద్యార్థులు ఆన్‌లైన్ విద్యా విధానానికి మారిపోవాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు పరస్పర సూచనల ద్వారా విద్యా మాధ్యమికాలను స్మార్ట్ ఫోన్ల ద్వారా, కంప్యూటర్ల ద్వారా అందుబాటులోకి తెచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం వారు కూడా ఈ దిశగా ఎంతో కృషి చేస్తూ ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నారన్నారు. మన విశ్వవిద్యాలయం కూడా ఈ దిశగా చాలా ముందడుగు వేస్తుందని, ఇలాంటి వర్క్‌షాపులు ఆన్‌లైన్ విధానానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు.

ఈ వర్క్‌షాపుకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన బెంగళూరు 'ఐబిఎం బిజినెస్ ఆపరేషన్ లీడర్' మేకల వి.రెడ్డి మాట్లాడుతూ... తమ వద్ద ఈ-లెర్నింగ్, ఈ-అసెస్‌మెంట్ & ఎడ్యుకేషన్ టెక్నాలజీస్‌కు సంబంధించిన ఉచిత ప్యాకేజీలను ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఇవ్వగలమని చెప్పారు. అదేవిధంగా అందుకు తగిన నైపుణ్యాన్ని విస్తరింప చేయడానికి సహకరిస్తామని అన్నారు.

వర్క్‌షాప్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి.లోకనాథరెడ్డి మాట్లాడుతూ... 2000-2016 వ సంవత్సరానికి మధ్య ఈ 15 సంవత్సరాల వ్యవధిలో విద్యా విధానానికి ఎంతో తేడా ఉందని, మారుతున్న ప్రపంచ పోకడలతో పాటు మన బోధనా పద్ధతులను మార్చుకోవాలన్నారు. విద్యార్థులకు ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ రూపంలోనైనా విద్యా విజ్ఞానాన్ని ఇవ్వగలిగే లర్నింగ్ మెటీరియల్‌ను మనం నిరంతరం తయారు చేస్తూ విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఇవ్వగలిగేట్లు మరియు బోధన, పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను లెక్కగట్టడం మొదలైన విషయాలను ఈ వర్క్‌షాపు ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు తెలుసుకోగలరని చెప్పారు. ఐబిఎం బెంగళూరు వారు ద్రావిడ విశ్వవిద్యాలయంతో విద్యావిషయక ఒప్పందానికి ఎంతో సుముఖత చూపుతున్నారని తెలిపారు.

బెంగళూరు ఐబిఎంకు చెందిన అమరలింగేశ్వరరావు, ఆర్.లత, సురేష్, ఐబిఎస్ (ఐసిఎఫ్ఎఐ గ్రూప్)కు చెందిన ఇందిరా కోనేరు వారు వర్క్‌షాపులో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన 45 మంది అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ రోజు వర్క్‌షాపులో భాగంగా ప్యానల్ డిస్కషన్, లెర్నింగ్ మేనేజిమెంట్ సిస్టమ్ కాన్సెప్ట్, టూల్స్ అండ్ డిప్లాయబుల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆచార్య సి.వరదరాజులనాయుడు, ఆచార్య ఎన్.కనకరత్నం, ఆచార్య డి.శ్రీనివాస కుమార్, కంప్యూటర్ విభాగానికి చెందిన డా.టి.అనురాధ, డా.ఎస్.అక్యుటర్‌బాబు, డా.వి.కిరణ్‌కుమార్, డి.మాబుని, బి.ఎన్.కళావతి, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ogies
Special Invitee
Prof. C.LOKANATHA REDDY


DRAVIDIAN UNIVERSITY
Department of Computer Science
e-Learning, e-Assessment & Education Technologies
06th-08th February 2017
Prof E.SATHYANARAYANA
Prof C.Valli Kumari, Vice-Chairperson, APSCHE
Mr Mekala V.Reddy, Business Operations Leader,IBM
Ms R.Latha, IBM Analytics
Prof B.Tirupathi Rao
Prof C.Lokanatha Reddy
Prof. C.VARADARAJULU NAIDU
Prof. B.TIRUPATHI RAO
Prof.E.SATHYANARAYANA


DRAVIDIAN UNIV
Department of Computer Science
e-Learning, e-Assessment & Education
06th-08th February 2017
Prof E.SATHYANARAYAN
Prof G.Balasubramanian
Prof B.Tirupathi Rao
Prof C.Lokanatha Reddy
Prof C.Valli Kumari
Mr Mekala V.Reddy
Ms R.Latha
Prof C.Varadarajulu Naidu
Prof. B.TIRUPATHI RAO

